# నేరము - శిక్ష

— తప్పిరం సీతారామాంజనేయులు

"పేరేమిటమ్మా?"

"రాములమ్మంటారండీ!"

"మా ఇంటిలో రెండు పూటలా పని చేయాలి! రెండు పూటలూ ఇల్లూ వాకిలి తుడిచి, ముగ్గులు పెట్టి, నీళ్ళు పట్టి, అంట గిన్నెలు తోమి వంటింట్లో చక్కగా అమర్చి పెట్టాలి! వంట మాత్రం నేనే చేసుకుంటాను! జీతం ఎంత తీసికొంటావు!" సరోజ సరసగా పల్కుతుంటే, ఆమె ముఖం లోకి చూస్తూండిపోయింది రాములమ్మ.

"ఎంత చక్కని ముఖం! అపరలక్ష్మి దేవిలా వుంది! మనిషి కూడ మంచిదానిలానే వుంది" రాములమ్మ తనలో అనుకొంది.

"ఏం అలా చూస్తున్నావు?"

"అబ్బే ఏమీలేదమ్మగారు!"

"జీతం ఎంత తీసికొంటావో చెప్పు!"

"జీతం దేముంది అమ్మగారు! తమకు తోచినంత యివ్వండి. ఈ పనైనా నే నింతవరకు ఎవరింట ఎక్కడా చేయలేదండి. అందుకని ఎంత తీసికోవాలో నాకు తెలియదండి" అంది రాములమ్మ.

రాములమ్మ వైపు విస్మయంగా చూసింది సరోజ. "మరి యింతవరకు ఎక్కడా చేయని దానివి మరిప్పుడెందుకు యిలా పాచి పని చేయాలనుకుంటున్నావు?"

"ఏమి చెప్పమంటారండీ అమ్మగారూ! మా ఆయన సంపాదించే సంపాదనతో సంసారం వెళ్లటం లేదండీ! అందుకని మా ఆయన సంపాదనకి తోడుగా ఏమైనా కొంచెం సంపాదన వుంటే వేడి నీళ్ళకు చన్నీళ్ళగా సంసారం కాస్తంత సుఖంగా వెళ్తుందని ఆశండీ!"

"నీకు పిల్లలెందరు?"

నాకు ఒకడే కొడుకు పుట్టాడండి! మా అత్తమామలు పనిచేయలేరండి! అత్త మాసం కుక్కి మంచాల్లో పడుకొని వుంటారండి! మా ఆయన ఒక్కడి సంపాదనతో సాన యిబ్బందిగా వుంటోందండి. అందుకని ఏదో ఓ పనిచేసి కొద్దిగానైనా డబ్బు సంపాదించాలని అనుకొని యిలా [illegible] కున్నానండి!"

రాములమ్మ తీసికొన్న నిర్ణయానికి కొద్దిగా ముచ్చటపడింది సరోజ. వెంటనే ఆర్డరు జారీ చేసింది, "అయితే సరి. రేపటి నుంచి పనిలోకి రావాలి సుమా"

"అలాగే నండమ్మగారూ! వెళ్ళొస్తానండి"

అని చెప్పి వెళ్ళిపోయింది రాములమ్మ.

రాత్రి ఏడు కావస్తూంది. చీకట్లు అలుముకుంటున్నాయి. కార్పొరేషన్ వారి వీధి దీపాలు ఆ చీకట్లో వెల వెల బోతున్నాయి. సాయంత్రపు గాడ్పులు మెత్తగా వీస్తున్నాయి. సన్నజాజి పూల

వచ్చే వారం నుంచి కొత్త సీరియల్ ప్రారంభం

# "ఉషోదయం"

(నవల)

రచన: కుమారి బద్దెపూడి సుధారాణి

సౌరభం గుభాళిస్తూంది. ఇంట్లో ఏమీతోచక, చక్కగా ముస్తాబై భర్త రాకకోసం వీధి గుమ్మంలో నిలబడింది సరోజ. కొత్తగా కాపురానికొచ్చిన సరోజలో వింత కోరికలు రేగుతున్నాయి.

దూరాన్నించి స్కూటర్ వస్తున్న శబ్దం గమనించిన సరోజ ఆత్రుతగా చూసింది రోడ్డువంక. రాను రాను ఆ శబ్దం దగ్గరవుతున్నందువల్లన, తనభర్త చంద్రకాంత్ వస్తున్నాడని నిర్ధారణ చేసికొని, గబ గబా ఇంట్లోకి అడుగులు వేసింది సరోజ.

వీధి వాకిట్లో స్కూటర్ ఆగిన శబ్దం అయ్యేసరికి సరోజ హృదయం ఆనందంతో పరవళ్లుతొక్కింది.

వరండాలో స్కూటర్‌ని స్టాండుచేసి, "సరోజా, సరోజా! అంటూ ఇంట్లోకి వచ్చాడు చంద్రకాంత్.

బెడ్ రూం గుమ్మంలో మందహాసంగా నిలబడి వున్న సరోజను చూచి, ఏమిటిలా మవునం! మాట్లాడటం తెలీదా?" అంటూ సరోజను కౌగిలిలోనికి తీసికొన్నాడు. ఆమె జడలో చేరిన జాజులు అతన్ని మరీ రెచ్చగొట్టేయి. ఆమెను మరింత కౌగలించుకొని తనలోకి అదుముకున్నాడు.

"ఇంత ఆలస్యం చేశారేం?"

"ఎక్స్యూజ్ మీ! ఇక్కడ మనుషులు మనకి కొత్త కదూ! అందుకని లేటయింది! అయినా, ప్రాణమంతా ఇక్కడే వుంది సుమా!"

"భోజనం చేయరూ? ఆకలి వేయటం లేదూ?"

"ఆకలా? అవునవును, ఆకలివేస్తూంది! కాని ఆ ఆకలిక మందు భోజనం కాదు!

"మరింకేమిటి?"

"నువ్వే! సరోజా, నువ్వే!" ఉద్రేకంలో మాట్లాడుతున్న చంద్రకాంత్‌ని విడిపించుకుంది సరోజ.

విస్మయంగా చూసేడు సరోజ వైపు.

"ప్రస్తుతానికిది చాల్లెండి" తర్వాగా నడిచింది సరోజ.

బట్టలు మార్చి, భుజాన టవలు వేసికొని పెరట్లోకి నడిచాడు చంద్రకాంత్.

"సరోజా, చెప్పటం మరిచాను! పని మనిషి వచ్చి వెళ్ళిందా?"

"ఆ! వచ్చిందిలే! ఇంతకుముందు ఎక్కడా పనిచేయలేదట! జీతమెంతని అడి

గితే మీ ఇష్టం అంది. మంచిదానిలానే వుంది. రేపటినుండి పనిలోకి రమ్మని చెప్పాను." అంది సరోజ.

"మా జవానుతో చెప్పాను. ఎవరైనా మంచి పనిమనిషిని చూడమని. అయితే వచ్చి కనపడి వెళ్ళిందన్నమాట." చంద్రకాంత్ అన్నాడు నిర్లిప్తంగా.

ఆ ప్రదేశమంతా పూరిగుడిసెల మయం. అన్నీ ఇరుకు సందులు – ఒక యింటిచూరు యింకొక యింటి చూరుకు ఆనుకుని వున్నాయి. ఏ సందులో చూచినా మురుగు కాలువల దుర్గంధం వాసన – పందులగోల. తాగి ఏగాదాలాడుకునేవాళ్ళు ఎక్కువగా గోల చేస్తున్నారు

ఆ చిన్న యిరుకు సందులలో తాగి మైకంలో దారి తెలియక అపస్మారకంలో పడిపోయిన వారిని రిక్షాలలో ఎక్కించుకుని, తమ మొగుళ్ళది తప్పుకాదన్నట్లు, ఆ సారా కొట్టువాళ్ళదే తప్పయినట్లు కొట్టువాళ్ళని తిట్టుకుంటూ రిక్షా వెనకాల నడుస్తూ, రాళ్ళలో బండిముందుకు వడిగా సాగనందుకు రిక్షా వెనకాల నెట్టుకుంటూ, బండివాడికి సాయపడుతూ, తమ తమ యిళ్ళకి, తమ మగాళ్ళని చేరవేసుకుంటున్నారు, అప్పటి వరకు కూలినాలి చేసికొని యిళ్ళకు చేరుకున్న ఆడంగులు.

"రామి ఒసేరామి? ఎక్కడ చచ్చిందో నా యాలి! ఉలుకూ పలుకూ లేకుండా పండింది" నిషాలో తూలుతూ వచ్చి వాకిట్లో వాల్చి వున్న నుక్కి మంచంలో కూర్చున్నాడు. రాములమ్మ మొగుడు నారిగాడు.

అప్పటి గాకా అత్తమామలకు కూడు కూర పెట్టి, పిల్లగాడికి కూడ నాలుగు మెతుకులు నోట్లో కుక్కి, వాళ్ళను సముదాయించి, ఈతాకుల చాపమీద కునుకు తీస్తున్న రాములమ్మకి మొగుడు నారిగాడి మాటలు వినిపించి, మెల్లగాలేచి, వాకిట్లోకి వచ్చి నిలబడింది. సారా వాసన గుప్పున తగిలింది ముక్కుగూళ్ళలోనికి.

"ఛీ, ఛీ ఎదవ బిరుకు మొన్న తాగనని గంగానమ్మమీద ఒట్టేసుకున్నాడు పైగా, మళ్ళీ తాగొచ్చేడు ఏం గొడవ చేస్తాడో ఏమో."

రాములమ్మ వాకిట్లోకి రావటం చూశాడు నారిగాడు. "ఎవతే అది? ఎవతే అది? అని అడుగుతుండాను. మూగ దెయ్యమల్లే మాట్టాడవేమే, నానొచ్చి ఎన్నిగంటలైనాది ఎక్కడికి పోయావే?"

"అదిగో ఏవయ్యో! మళ్ళీతాగొచ్చిగొడవ చేత్తుండావు. మొన్న గంగానమ్మ జాతర నాడు ఆ తల్లిమీద ఒట్టుపెట్టుకొని తాగనన్నావా; లేదా? మళ్ళీ యియ్యాల యీ గోలేంది? నువ్విట్టాగే గోల జేశావంటే ఆ పకాశం ఏడ్డుగార్ని పిలుసుకొత్తాను. ఏందనుకుంటివో."

"ఏందే వాగుతున్నావ్? రమ్మనూ. నాయాళ్ళను ఎవడు సెపుతాడో తిర్పు. గంగానమ్మా. నన్ను చమించు తల్లీ! నీ మీద ఒట్టేసుకున్నమాట నిజమే! కాని మాట నిలబెట్టుకో లేకపోయాను. అయినా! నువ్వు మాతాగుమోతోళ్ళను నమ్మవుగా తల్లీ! నమ్మొద్దు. ముమ్మాటికీ నమ్మొద్దు!"

"ఎదిసీవు తోడాను, తొరగా తానం చెయ్యి! కూడు పెడతాను." అని రాములమ్మ ఇంట్లోని కెళ్ళింది

సారా వాసన గుప్పున వేస్తూంది.

నారిగాడు ఏదో గొణుక్కుంటూ, మంచంలో నుండి లేచి, తూలుతుంటూ నీళ్ళతొట్టి వైపు చీకట్లో అడుగులు వేస్తూ మెల్లగా కదిలాడు. రాత్రి బాగా పొద్దుపోయింది. నల్లని ఆకాశంలో తెల్లని నక్షత్రాలు తారా జువ్వల్లా

మెరుస్తున్నాయి. కుక్కి మంచంలో ముసలాడు దగ్గు లంకించు కున్నాడు. దూరాన ఎక్కడో కుక్కలు మొరుగుతున్నాయి. చాపమీద పడుకుని నిద్రలో దోమల కాటుకు అటూ, ఇటూ కొట్టుకుంటున్న తన రెండేళ్ళ కొడుకు వెంకటేశ్వర్లు వీపు మీద చేతితో ముద్దుగా తట్టి మూలకి పెట్టిన పాత చీర ముక్కతో వాడి శరీరాన్ని కప్పింది రాములమ్మ.

"సారా సీసాలో గుండె పెట్టి నిద్రపోతున్న తన మొగుడులా అవ్వకూడదు తన బిడ్డ. బాగా చదువు చెప్పించి, పెద్దవాడిలా తయారు చేయాలి. వాడి అదృష్టం ఎలా వుందో మరి! తన మొగుడు సంపాదనతో తన సంసారం ఒక్క అడుగుకూడ ముందుకు పొంగటంలేదు. సంపాదించే దాంట్లో సగం తాగటానికే సరిపోతుంది ఒక్కొక్కసారి పస్తులుకూడ వున్నరోజులు న్నాయి. అందుకే తానుకూడ ఏదైనా పని చేసికొని, పిల్లగాడి ముందు బతుకుకోసం ఏమైనా కొంత వేయాలి ఆ మీద భగవంతుడే వుంటాడు" ఇలాంటి ఆలోచనలతో తలలు కలుతున్న రాములమ్మకి ఆ రాత్రి ఎంతో రాత్రిదాకా నిద్రే పట్టలేదు! పొద్దున్నే తెగవాలి; గబగబా ఇంటిపనులు చీకటి ముఖానే చూసుకొని సరోజమ్మ గారింటికెళ్ళాలి! సరోజమ్మగారు చాన మంచిదానల్లే వుంది! పని మాత్రం శుభ్రంగా చేసి, ఆ మొగుడూ పెళ్ళాల మంచితనాన్ని పొందాలనుకుంటూ ఏవేవో ఆలోచనలతో కళ్ళు మూసుకుని నిద్రపోటానికి పూనుకుంది. కాని ఆ రాత్రి తెల్లారే వరకూ రాములమ్మ కలత నిద్రే పోయింది

తెల్లారగట్ట, బజారు పంపు నీళ్ళ మోతతో, తృళ్ళిపడి లేచింది రాములమ్మ. కుర్రాణ్ణి ముసలమ్మ పక్కలో పడుకోబెట్టి, జుట్టు ముడి సరిగా వేసికొని, ఈతాకుల చాప మట్టె గుడిసెలో ఓమూల పడేసి, మట్టి కడవతో నాలుగు కడవలు నీళ్ళు తెచ్చుకొని గుడిసెలో కుండల్లో పోసుకుని, ముసలమ్మకు చెప్పి బయలుదేరింది రాములమ్మ.

మసక చీకట్లు తొలగుతూ వస్తున్న వెలుగు రేఖల ధాటికి తాళలేక పారిపోతున్నాయి. పక్షులు గూడు తమ గూళ్ళనుండి రెక్కలు ఆడిస్తుంటూ, అరుచుకుంటూ ఆకాశంలో వాటికి ఋణమిచ్చిన దిక్కులకు ఎగిరి పోతున్నాయి.

ఎగిరి పోతున్న ఆ పక్షులకి ఏ సమస్యా విధానంలో బాధ్యతలేదనుకుంది. కాకుంటే అవి గాలిలో ఎగురుతున్నాయి తాను నేల మీద నడుస్తోంది

"సరోజమ్మగారూ! సరోజమ్మగారూ!"

సరోజ తలుపు తీసి చూసింది. నవ్వుతూ పలకరించిన రాములమ్మను చూచి తానుకూడ నవ్వింది సరోజ

"ఇంకా సరిగ్గా తెల్లారలేదు అప్పుడే వచ్చావేం?"

"అదేంటమ్మగారూ! కాకులుకూడ లేచి కావు కావు మంటూ మేత కోసం ఎగిరి పోతుంటే తెల్లారి లేదంటారేమి టమ్మగారూ!" అంటూ చీపురి పట్టుకుని వాకిట్లో పాచిని ఊడ్చటం మొదలు పెట్టింది రాములమ్మ.

సరోజ నవ్వుకుంటూ ఇంట్లోకి వెళ్ళిపోయింది

"రాములమ్మ వచ్చిందల్లే వుందే?"

చంద్రకాంత్ భార్యను పలుకరింపుగా అడిగేడు

"చూశారా! ఎంత పెందలాడే వచ్చిందో"

"అవునవును. ఈ పూట్నా కాఫీ పెట్టిగా యిస్తావు కదూ."

బుంగమూతి పెట్టింది భర్తవైపు గారాబంగా చూస్తూ.

"అబ్బ ఎంత బావున్నావోయ్" అంటూ భుజాలమీద చేతులు వేసి దగ్గరకు తీసికో

పోయాక.

రాములమ్మకు పని పురమాయించాలి ప్లీజ్! వదలండి" అంటూ చంద్రకాంత్ చేతులను విడిపించుకుని, పెరట్లోకి వెళ్ళింది

చంద్రకాంత్ తలగడ దిండుని గుండెల్లో దాచుకుంటూ బోర్లా పడుకున్నాడు.

పూర్తిగా తెల్లారే సరికి ఇంటి పనులన్నీ పూర్తి చేసింది రాములమ్మ ప్రతిపని ఎంతో ఓపికగా శుభ్రంగా చేసినందుకు చాల తృప్తి పడిపోయింది సరోజ

"వెళ్తానండమ్మగారూ, మళ్ళీ సాయంత్రం వస్తానండి!" అంటూ నవ్వుకుంటూ వెళ్ళిపోయింది రాములమ్మ

రాములమ్మ సరోజ వాళ్ల కుటుంబానికి బాగా పాతపడిపోయింది. ఇంటి పనులన్నీ జాగ్రత్తగా శుభ్రంగా చేస్తూండటంచేత రాములమ్మపై ఆ దంపతులకు సదభిప్రాయం ఏర్పడింది.

ఇప్పుడు రాములమ్మ ఆ ఇంటి పనిమనిషి మాత్రమే కాదు. సరోజకు ముఖ్య సన్నిహితురాలుకూడ.

మరోసారి చంద్రకాంత్ రాములమ్మని "నెలజీతమెంతివ్వమంటావు రాములమ్మా!" అని అడిగినప్పుడు "మీ ఇష్టం బాబుగారూ!" అని వూరుకుంది.

వెంటనే చంద్రకాంత్ ఆలోచించకుండా జేబులో నుండి రెండు పది కాయితాలు తీసి, రాములమ్మ చేతిలో పెట్టాడు.

"మెరుస్తున్న కళ్ళతో, సంతోషంగా చంద్రకాంత్ వైపు చూసింది బాబుగారూ." అంటూ

"పరవాలేదు తీసికో రాములమ్మా. నీ కష్టం నాకు తెలియనిది కాదుగా. నిన్ను సంతోషపెట్టకుండా పని చేయించుకోటం మాకు ధర్మం కాదు. అందుకే యిచ్చాను. ఉంచుకో" అన్నాడు చంద్రకాంత్.

తాను నెలరోజులు పడిన శ్రమ ఫలితాన్ని ఆ రూపంలో చూచుకున్న రాములమ్మ పొంగి మనస్సు సముద్రంలా ఆనందంతో పొంగిపోయింది. ఆ రెండు కాయితాల్ని చెంగున మడత పెట్టి ముడేసుకుంది. కాని వెంటనే దిగులు పడిపోయింది. ఈ డబ్బును గాని ఇంటికి తీసికెళ్తినా, నా మొగాడు నన్ను బతకనివ్వడు ఈ డబ్బు వాడికళ్లకు నిషాలా కనిపిస్తది. మరేమిచేయటం. మెరుపులా ఒక ఆలోచన వచ్చింది.

"సరోజమ్మగారూ!"

"ఏమిటి రాములూ?"

"మరేనండమ్మగారు!"

"ఏమిటో చెప్పు?"

"మరండి, ఈ డబ్బు మీ దగ్గర దాచి పెట్టండమ్మగారూ?"

"ఎందుకని?"

"నా మొగుడు ఈ డబ్బునిగాని చూస్తే వల్లూపాయి తెలియకుండా తాగి తందనాలాడ్తాడు అసలు ఇంటి ముఖమే చూడడు రెండు మూడు రోజుల దాకా."

"మీ ఆయన సంపాదనతో సంసారం గడవటం లేదన్నావుగా?"

మరేనండి! ఆ మాట అన్నమాట నిజమే గాని, ఆ సంసార బాధలు ఒక్కనాటితో తెల్లారేవి కాదండి! అయెప్పుడూ ఉండేవేనండి!

"మరి డబ్బుతో ఏం చేస్తావు?"

"నా సంపాదనంతా కూడబెట్టి, నాకొడుక్కి మంచిగా చదువు చెప్పించి ఉద్యోగం చేయించాలని వుందండీ!"

"అబ్బ! ఎంత బరువైన కోరిక, కోరుకున్నావు రాములమ్మా!"

దిగాలు పడిపోయింది రాములమ్మ!

"సరోజమ్మగారూ! ఎందుకలా అన్నారు. నా కోరిక మీకు విపరీతంగా అనిపిస్తుందా."

"అబ్బే! అందుకుకాదు. నేననేది?"

అది నీ మొగుడు అనుకోవలసినమాట. నువ్వనన్నట్లు జరగటం మాటలతో పనికాదు. చదువులు, ఉద్యోగాలంటే ఊరికే ఉన్నా యనుకుంటున్నావా? ఈ రోజులలో! అయితే నీ కోరికలో తప్పులేదు రాములమ్మా! నీ కోరిక తప్పక ఫలించాలనే నా ఆశ! ఆ పైన దైవసంకల్పం. నీకొడుకు అదృష్టం" అంది సరోజ.

సరోజ చేతుల్లో డబ్బుపెట్టి." వెళ్ళొస్తా నమ్మగారూ:" అంటూ ఇంటివైపు దారి తీసింది రాములమ్మ.

చీకట్లు కొద్ది కొద్దిగా అలుముకుంటూ వెలుగును మింగుతున్నాయి. పడమటి దిక్కున ఎర్రని ఆకాశం చీకట్లు కమ్ముకుంటూ భయాన్ని సూచిస్తూంది. గోవులు, పాలెగాళ్ళు ఇంటి ముఖంపట్టి హుషారుగా నడక సాగుతూంది.

రాములమ్మ మసక చీకట్లో ఇల్లుచేరి చీకటింట్లో దీపం వెలిగించింది. మట్టిలో, ఆడి వచ్చి వాకిట్లో కూర్చునివున్న కొడుకు వెంకటేశ్వర్లు తల్లిని చూడగానే కాళ్ళకు చుట్టుకు పోయాడు. మురికిపట్టిన చొక్కా విడిపించి, శుభ్రంగా నీళ్ళుపోసి, ఉతికిన చొక్కా తొడిగింది. కొడుకు ముఖంలోకి తృప్తిగా చూసుకొని, తనివి తీరా ముద్దాడి ఇంట్లోకి వెళ్ళింది. గిన్నె నిండా అన్నం కూర కలిపి తీసుకొచ్చి తినిపించింది. చాప వాకిట్లో పర్చి, వాణ్ణి పడుకోపెట్టి, వరుసగా ముసలోడికి ముసలమ్మకి సత్తు గిన్నెలలో కూడుతోడి వాళ్ళ చేతుల కందించింది. మామూలు దినచర్యగా. రాత్రి పది దాటాక సారా నిషాలో ఇంటికి చేరే మొగుడుకోసం ఎదురుచూస్తూ కూర్చుంది! ఇది రాములమ్మ నిత్యమూ ఎదురు చూస్తున్న దినచర్య! తెల్లవారుతూంది. మరల ప్రొద్దుకూకుతూంది! తన మొగుడు దినచర్యలో కూడ ఏమీ మార్పు లేదు. కష్టపడి సంపాదిస్తాడు. కాని ఎవరు సుఖపడుతున్నారు! సగం తాగి, మిగతాది ఆగం చేసి, మైకంలో ఇల్లు చేరతాడు!

"చంద్రకాంత్ బాబుగారింటికి దగ్గరలోనే వుంది కాన్వెంటు స్కూలు. పొద్దినపూట ఇంటింటికి తిరిగి పిల్లల్ని ఎక్కించుకుని స్కూలు దగ్గర దింపుతుంది స్కూలు బస్సు! అందులోనుండి చక్కని బట్టలతో అంతా ఒకే సైజు, ఒకే రంగు బట్టలతో ఒక్కొక్కరూ బస్సు దిగుతూంటే ఎన్నోమార్లు చూసింది తాను. కడిగిన ముత్యాల్లా ఎంత బాగుంటారో ఆ బాబులు. తన కొడుకు వెంకటేశ్వరుకూడ వారిలో ఒక్కడుగా తానెప్పుడు చూస్తుంది? ఏమో తన చిత్తకా యోగముందో లేదో! సరోజమ్మ గారన్నట్లు వాడి అదృష్టమెలా వుందో! భగవంతుడా! నా కొడుక్కి చదువు ప్రసాదించి పెద్దవాడిని చేయించు తండ్రీ! నీ దయవుంటే నా కొడుకు పెద్ద చదువులు చదువుతాడు. తండ్రీ! నీ చల్లని చూపులు నా కొడుకు మీదకి తిప్పి నా బిడ్డని సర్వదా కాపాడు తండ్రీ!" నిరాశా నిస్పృహలతో కొట్టుమిట్టాడుతూ కొడుకు భవిష్యత్ నిగురించి బంగారు కలలు కంటూ తానుకూడ తన కొడుకు ప్రక్కగా మేను వాల్చింది రాములమ్మ. భర్త రాకను గమనిస్తూ!

ఆరు నెలలు గడిచేయి.

ఆ రోజున సరోజ చెప్పిన మాటలు! "రాములమ్మా! నేను రేపు మా వూరికి వెళుతున్నాను. అయ్యగారికి నీళ్ళతోడటం రెండు పూటలా ఇల్లు శుభ్రపరచటం యిత్యాది పనులన్నీ చేస్తావు కదూ?"

"అవును. అమ్మగారికి గర్భిణి పుట్టింటి కెడుతున్నారు పండంటిపాపాయినో బాబునో ఎత్తుకొస్తారు మళ్ళీ వచ్చేటపుడు" తనలో అనుకుని, సరోజకు సమాధానంగా, 'అలాగే నమ్మగారు! మీరేమీ దిగులు పెట్టుకోకండి! అయ్యగారికేమికావాలో నేను చూసుకుంటా

లేండి అమ్మగారూ!' అంది రాములమ్మ!

"నువ్వెంత మంచిదానివి రాములమ్మా!"

"ఏమిటండీ అమ్మగారు! మంచేమిటండీ మంచి! మడిసై పుట్టినాక, మనిషిగానే వుండాలి గాని, గొడ్డులాగ ఎలా వుంటామండీ!"

"కాని నువ్వనుకుంటున్నట్టు మంచిది కాదీ లోకం. ఎంతో క్రూరమైనదీ లోకం! నీలాంటి మంచివాళ్ళు నలుగురున్నంత మాత్రాన అంత చెడిపోయిన లోకాన్ని ఎలా ఉద్ధరించగలుగుతారు?"

"సరోజమ్మగారూ! ఈ లోకం నిజంగా మీ రూహించినంత పాడులోకమైతే, మీరు చెప్పిన మాట యదార్థమే! కాని ఈ విషయాలన్నీ మీ రెందుకంటున్నారో నాకు తెలియటం లేదండీ"

"చదువుకున్నదానికి నాకే అంతుపట్టకుండా వుంటాయి కొన్ని సంఘటనలు. అమాయకురాలివి నీకెలా తెలుస్తాయి రాములమ్మా."

"అవునండమ్మగారూ? అయినా యివన్నీ నాకెందుకులే."

"ఇదిగో రాములమ్మా! ఈ రోజుతో నీ జీతం తాలూకు మొత్తం నూట ఇరవై అయినాయి తెలుసా?" అంది సరోజ.

"నాకెందుకండీ యీ లెక్కలన్నీ నా పిల్లగాడికి అయిదో ఏడు వచ్చేదాకా మీ దగ్గరుండాలిసిందే! అందాకా నాకు లెక్కలు చెప్పకండి." అంది రాములమ్మ భక్తిభావంగా.

సరే నీ యిష్టం" అంది సరోజ

"వత్తానండమ్మగారూ!" అంటూ ఇంటి దారి పట్టింది రాములమ్మ.

"రాములమ్మా! ఓసారిలా వాస్తావా?" —చంద్రకాంత మాటలకు కొంచెం విస్తుపోయింది రాములమ్మ. "అమ్మగారు వూరి కెళ్ళిన కాడినుంచి చూస్తుంది తాను. ఆయన మాటల్లో చూపుల్లో తాను కొన మార్పు చూస్తుండాది. పని లేకపోయినా మాటి మాటికీ పిలుస్తుండా రెందుకో." అనుకో సాగింది రాములమ్మ.

మళ్ళీ పిలుపు వినపడింది.

రాములమ్మ చేతులు శుభ్రపర్చుకుని చంద్రకాంత్ గదిలో కెళ్ళింది చంద్రకాంత్ మంచంపై వెల్లికిలా పడుకుని వున్నాడు. కళ్ళు మూస్తూ తెరుస్తూ నుదుటపై చేత్తో నిమురుకుంటున్నాడు

"బాబుగారూ! పిలిచారెందుకో"

"రాములమ్మా! తల పగిలిపోతూంది. కాస్త అమృతాంజనం వెతికి యివ్వవూ?"

రాములమ్మ మౌనంగా వెనుదిరిగి వెళ్ళి అల్మైరాలో వున్న అమృతాంజనం సీసా తీసికెళ్ళి చంద్రకాంత్ కిచ్చబోయింది

"కాస్త నుదుటిమీద రాయవూ? అబ్బ!" అని మూలగసాగేడు చంద్రకాంత్

"పాపం ఎంత బాధపడుతుండారో! బాబుగారిమీద అనవసరంగా అపోహపడింది తాను!" అనుకుంటూ సీసా మూత తీసి కాస్తంత వ్రేలితో తీసి వంగుని చంద్రకాంత్ నుదుటిపై రాయసాగింది.

కళ్ళు మూస్తూ, తెరుస్తూ బాధను వ్యక్తపరుస్తున్న చంద్రకాంత్ కళ్ళకు రాములమ్మ నిండుగా కనిపించింది.

కళ్ళ కైపుతో మత్తెక్కిన చంద్రకాంత్ రెండు చేతులూ రాములమ్మ నడుముని బంధించాయి!

"బాబు గారూ? ఏమిటిది? మీ కిది న్యాయంకాదు. నేను కూటికి మాత్రమే పేద దాన్ని. వదలండి! బాబుగారూ! వదలండి! నన్ను పాడు చేయకండి!" అంటూ మూలుగుతూ, పెనుగులాడ సాగింది.

కాని, నిస్సహాయురాలై రాములమ్మ అపవిత్రమై పోయింది.

రాములమ్మకు తెలివి వచ్చి అంతకు ముందు జరిగిన భీభత్స సంఘటన్ని తల్చుకుంటూ ఒక్కసారి తటాలున కూచ్చుంది.

తన శరీరం వంక చూచుకుని కుళ్లి కుళ్లి ఏడ్చింది పాడు బతుకు ఇంకా బతకటం వృధా కాని తన బాబు అనాథై పోతాడు వాడు బాగా చదివి గొప్పవాడవ్వాలనుకుంది తాను. కాని యింతకు ముందు జరిగిందేమిటి ! తన మొగుడు నారిగాడికి, తన బాబు వెంకటేశ్వర్లుకి తన ముఖమెలా చూపించాలి ! భగవంతుడా, నన్ను కాపాడలేపోయావు" అంటూ భోరున ఏడ్వసాగింది కాని నలిగిన పక్కమీద కనిపించిన రెండు పది కాగితాలు రాములమ్మని చూచి వికటాట్టహాసం చేస్తున్నాయి. వాటిని ముక్కలు ముక్కలుగా చింపి పారేసింది కసిగా

ఆ ఇంటిలో ఇంకెవరి కొరకో తీక్షణంగా వెతికాయి రాములమ్మ కళ్ళు అగ్నిగోళాల ఆకారంలో, కాని, మనుష్య జాడ, అలికిడి లేకపోవటంతో నిరాశగా, బయటికి నడిచింది శోకదేవతలా

చీకటి పడుతూంది పక్షులు గూళ్ళకి చేరుకుంటున్నాయి మసకచీకట్లో మినుకుమినుకుమంటున్నాయి నక్షత్రాలు రాములమ్మ ఉసూరుమంటూ ఇల్లు చేరుకుంది.

వెంకటేశ్వర్లు ఎక్కడో ఆడివచ్చి చాప మీద పడుకున్నాడు నుక్కి మంచంలో ప్రాణాలు బిగపట్టుకున్న ముసలాళ్ళు ఏదో గొణుక్కుంటున్నారు

రాములమ్మ మనస్సు వికలంగా తెలియని భయంతో వణికిపోతూంది. తనవారందరికీ తానెంతో దూరమైపోతున్నట్లు, ఈ లోకమంతా తనను వెక్కిరిస్తున్నట్లు కుమిలిపోసాగింది !

ఈ విషయం నారిగాడికి చెప్పి ఆచంద్రకాంత్ గాణ్ణి నడివీధిలో కుక్కను కొట్టినట్టు చావగొట్టించాలనుకుంది కాని నారిగాడికెట్టా చెప్పాలి ? ఓ వేళ తాను చెప్పగలిగినా నారిగాడు తనను ఆదరిస్తాడని నమ్మకమేమిటి ? నారిగాడు అంత గొప్పవాడు కాదు ! మరి తనేంచేయాలి ? తనకు జరిగిన అన్యాయానికి ప్రతీకారం ఎలాతీర్చుకోవాలి ?" మనస్సులో అనేక ఆలోచనలు పెట్టుకొని యాంత్రికంగా ఇంట్లోకి బయటికి తిరుగుతూ, ముసలివాళ్ళకింత కూడుపడేసి వెంకటేశ్వర్లుని కౌగిలిలో దాచుకుని వెక్కి వెక్కి సోకిస్తూ పరుండిపోయింది రాములమ్మ

ఊరు మాటుమణిగాక, తూలుకుంటూ వచ్చేడు నారిగాడు గుప్పున సారావాసనతో. వాడు వస్తూనే తిట్టుకుంటూ వచ్చేడు. వాడి గోలకు నిద్ర మేల్కాంచిన రాములమ్మ నీళ్ల తోడి భోజనం వడ్డించింది

కంచంలో ఎర్రకారం చూసి ఉగ్రుడై పోయాడు నారిగాడు ఏందే చేపలు పులుసు పెట్టమని నాను సెప్పనేదటే ! ఎర్రకారం నూరి నా మొకాన కొట్టేవు, నీకు ఒల్లు బలిసిపోనాదే" అంటూ రాములమ్మ జుట్టుపట్టుకుని గుంజకేసి మూడుసార్లు గుంజేసరికి రాములమ్మ తల దిమ్మతిరిగి, కళ్ళు బైర్లు కమ్మేయి

నారిగాడు కూడు తినకుండా కంచంలో నీళ్ళు పోసి, రాములమ్మని తిట్టుకుంటూ బయటికి నడిచేడు,

రాములమ్మ కుళ్ళి కుళ్ళి ఏడుస్తూ అక్కడే కూలిపడింది బయట నారిగాడు చాలాప్రొద్దుపోయేదాకా రాములమ్మని తిడుతూనే వున్నాడు

"మనిసి జల్మ ఎత్తాడు ఎందుకు ? ఎదవ బతుకు కనీసం ఆనదాని కష్ట సుఖాలు తెలిసికోలేని తనం ఎవర్ని ఉద్ధరించను ? తాగటం, నోటికొచ్చినట్టు తిట్టటం ఆపైన జరిగే పాడుగోలంతా తాను భరించటం. చీ ! చీ ! సత్తేనయిం కయ్యా !"

రాములమ్మ అంతరాత్మ విపరీతంగా ఘోషిస్తూంది కాని తనకోపం చల్లారేదెలా ! ఆ నీచుణ్ణి బజారెక్కించి అవమానించేదెలా !

దాంతో కటకటాలమధ్య నారిగాడికి కొన్నేళ్ళు జైలుశిక్ష!

రాములమ్మ చావుకి కారకుడైన చంద్రకాంత్ సమాజంలో పెద్దమనిషి అవ్వన్న ఎవరూ ఎన్నటికీ ఏమీ చేయలేరు!

కట్టుకున్న భర్త ఎంత దుర్మార్గుడైనా సహిస్తుంది స్త్రీ! కాని పరపురుషుని పశుబలానికి బలైనపుడు ఆత్మార్పణ చేసికోక తప్పదు

రాములమ్మ మరణంతో ఆ కొంప దిక్కులేనిదైంది

నారిగాడు జైల్లో కుమిలి కుమిలి ఏడ్వసాగేడు

నారిగాడు కొడుకు బజార్ల పాలయ్యాడు!

ఎవరైనా నాలుగు మెతుకులు వేస్తే అవి తీసికొచ్చి నారిగాడి ముసలి తల్లిదండ్రుల గిన్నెల్లో ఎడ్తాడు లేకుంటే ఎక్కడో అడుక్కుతిని ఏ తూము మీదో పడుకుంటాడు

చావురాని ఆ ముసలివాళ్ళు కళ్ళల్లో వూపిరి పెట్టుకుని ఎవరికోసమో ఎదురు చూస్తూ వుంటారు నేరంచేసిన చంద్రకాంత్ హాయిగా రోడ్లవెంట తిరుగుతున్నాడు

నిర్దోషి అయిన నారిగాడు ఇనుప చువ్వల మధ్య మ్రగ్గిపోతున్నాడు

నేరానికీ . శిక్షకీ మధ్య ఎంత దూరమో కదా ?

★

# ఉత్తరాలు

## 28-6-74

ఈ వారం "ప్రగతి" లో "మంచిచిత్రాలు రావాలి" అన్న అంశంపై కురుమద్దాలి విజయలక్ష్మి గారి అభిప్రాయం చాల చక్కగా వివరించారు. ప్రతి కుటుంబము చూడటానికి సరిపడే సినిమాలు, నీతి ప్రబోధాత్మకంగాను, నైతిక విలువలు పెంచేవిగాను వుండాలి

దాసం రామకృష్ణ, కుముదవల్లి

ఈ వారం ఆరు కథలు అణిముత్యాలు, ముఖ్యంగా "విశ్వసాహితి" శీర్షిక క్రింద ప్రచురిస్తున్న కథలు వారం వారం క్రొంగొత్త అనుభూతుల్ని చవిచూపిస్తున్నాయి ఈ వారం "ఉత్తరం" కథ ఎన్నో ఉన్నత శిఖరాల్ని అధిరోహించింది విస్మితన్న కథా వస్తువుగా ఓ సహజ దాంపత్యపు కథ "సెటిలింగ్" బాగుంది. "సారం గురునాధం" కథలో విషయం చిన్నదే! కానీ, గురునాధం జీవితంలో కొన్ని ఘన్నీ సంఘటల్ని అతి సహజంగా చిత్రీకరించి రక్తి కట్టించగలిగేరు

"అతను" కథ చిన్నదేమైనా వాస్తవిక దృక్పథంలో సాగింది

మహమ్మద్ అంకుశ్ అలీ.<br>
డోర్నకల్ జంక్షన్.

అశోక్ గారి "పున్నమి వెన్నెల పునరాగమనం" సీరియల్లో సంభాషణ కండ్లకు కట్టినట్టుగా ఉంది "ప్రేమజ్వాల" సీరియల్ అతి సున్నితంగా హుందాగా సాగిపోతున్నది "రక్తకుసుమం" కథలో నేటి వాస్తవికతను విశేషంగా చూపించారు

లతీఫొద్దీన్ అహమద్, ఇ జె సాంసన్.<br>
బి కైలాసం, కరీముద్దీన్ అహమద్.<br>
జి జగన్, పి రవీంద్రనాథ్<br>
శ్రీ ఎ ఎన్ ఆర్ సాంస్కృతిక సంఘం. సుల్తానాబాద్.

Edited, Printed and Published on behalf of Naveenandhra Printing, Industrial and Agricultural Company (P) Ltd by M. Nagabhushanam at Swatantra Art Printers, Vijayawada - 4.